

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,29 అక్టోబర్ 2025

8 పేజీలు


## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో
# మంత్రి పార్థసారథి విస్తృత పర్యటన

- గండి పడిన చెరువులు, పరిస్థితులు పరిశీలన
- తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ





**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్రగృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసుపార్థసారథి మంగళ వారం విస్తృతంగా పర్యటించారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలోని ఆగిరిపల్లి మండలం, నెక్కలంగొల్లగూడెం,ఆగిరిపల్లి గ్రామాల్లో మంత్రి పార్థసారథి అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటిం చారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆగిరపల్లి మండలం నెక్కలం గొల్లగూడెంలో గండిపడి తెగి పోయిన చెరువును మంత్రిపరిశీలించారు. అక్కడి పరిస్థితులపై మంత్రి అధికారులను అడిగి ఆరా తీశారు. తీసుకోవా ల్సిన జాగ్రత్తలు నష్టనివారణ చర్యలపై అధికారులు, స్థానికప్రజలతో చర్చించి. నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ఆగిరపల్లి గ్రామంలో కల్వర్టు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ కూలిన ప్రాంతాన్ని, నీటి వసతులను పరిశీలించి

- తరువాయి 2లో..

# ఉప్పుటేరులో ప్రమాదకర పరిస్థితులు లేవు

**సహాయక చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు**
**తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ పుట్టా మహేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు పర్యటన**

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలోన తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ పర్యటించారు. ఉదయం జోరువాన లోనే కొల్లేరు బయలుదేరిన ఎంపీ, కైకలూరు సమీపంలో మాదేపల్లి గ్రామంలో పంటపొలాల వద్ద రైతులతో మాట్లాడారు. కొల్లేరు సమీపంలో చెరువుల వద్ద ఆక్వారైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కైకలూరు నుంచి ఉప్పుటేరు బ్రిడ్జి వద్దకు చేరుకున్న ఎంపీ ఉప్పుటేరు నీటి ఉధృతిని పరిశీలించారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన ఉండి ఎమ్మెల్యే, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుతో కలిసి ఉప్పుటేరు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఎంపీ పుట్టా మహేష్ మీడియాతో మాట్లాడుతూ తుఫాన్ పరిస్థితులపై ప్రభుత్వం, అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, ఎటువంటి ప్రాణనష్టం జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు,నారా లోకేష్ నిరంతరం




పరిస్థితులను సమీక్షిస్తున్నారని, ప్రజా ప్రతినిధులంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోనే ఉండి, సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని ఎంపీ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఆహారం, అత్యవసర వైద్యం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.అనంతరం అక్కడినుంచి కైకలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని సందర్శించిన

- తరువాయి 2లో..

## తుఫాన్ ఎదుర్కొనేందుకు
## కట్టుదిట్టమైన
# ఏర్పాట్లు

ప్రజలు ఆందోళన చెందవద్దు
మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి





**కైకలూరు,మేజర్‌న్యూస్:** తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేసిందని, తీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందవద్దని

- తరువాయి 2లో..

## మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు
# కట్టుదిట్టమైన చర్యలు

**తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ,**
**ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే నాయకర్**







**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాల ముందస్తుఏర్పాట్లను కట్టుదిట్టంగా చేసిందని, తీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందవద్దని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజుశ్రీనివాసవర్మ అన్నారు.? మంగళవారం నరసాపురం నియోజకవర్గంలోని తీరప్రాంత గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ గొట్టిపాటి రవికుమార్,నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తదితరులు పాల్గొన్నారు.మొగల్తూరు మండలం పేరుపాలెం, కేపీ పాలెం గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాసకేంద్రాల్లో వసతి సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు.జిల్లాలో ఎక్కడా ప్రాణ,ఆస్తినష్టం జరగకుం డా పటిష్టచర్యలు చేపట్టాలని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండవలసిన అవసరంఉందని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

- తరువాయి 2లో..

## జిల్లా కలెక్టర్‌కు
# సీఎం చంద్రబాబు ఫోన్

**తుఫాను సహాయక చర్యలపై**
**ఫోన్ ద్వారా సమీక్ష**



**అమరావతి/ భీమవరం,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తతపై రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి 8:30 గంటలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి ఫోన్ ద్వారా ప్రత్యేకంగా సమీక్షించారు.కేంద్ర ఉక్కు,భారీపరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్

- తరువాయి 2లో..

## నేడు అన్ని విద్యాసంస్థలకు సెలవు

**ఏలూరు,మేజర్‌న్యూస్:**అన్ని మేనేజ్మెంట్‌ల పాఠశాలలకు ఈనెల 29 వ తేది బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోంథా తుఫాను భారీ వర్షాల దృష్ట్యా డిజాస్టర్ సెలవుదినంగా ప్రకటించి నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకట లక్ష్మమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఏ ప్రైవేటు పాఠశాల కూడా అదనపు తరగతుల పేరుతో ఎటువంటి తరగతులు నిర్వహించరాదని, ఆదేశాలను పాటించనట్ల యితే కఠినచర్యలు తీసుకొనబడునని ఎంఇఓలకు, డిప్యూటీ విద్యాశాఖ అధికారులకు డిఇఓ తెలిపారు. తెలియజేయవలసిందిగా ఆదేశించడం అయింది.

# ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడింపచేసేలా అధికార యంత్రాంగం పనిచేయాలి





తుఫాన్ పరిస్థితి, సహాయక చర్యలపై అధికారులతో సమీక్షించిన మంత్రి పార్థసారథి

నూజివీడు,మేజర్‌న్యూస్ : తుఫాను సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడింపచేసేలా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో మంగళవారం సాయంత్రం తుఫాన్ పరిస్థితి, సహాయక చర్యలపై అధికారులతో మంత్రి పార్థసారధి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ మొంథా తుఫాను మంగళవారం రాత్రికి తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుండి 110 కిలోమీటర్ల వేగంతో పెను గాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపు ప్రమాదం ఉన్న ప్రతీ ప్రాంతంలోని ప్రజలను వెంటనే తుఫాన్ పునరావాస కేంద్రాలకు తరలించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తుఫాన్ పునరావాస కేంద్రాలకు తరలించాలని, వారికి నాణ్యమైన భోజనం, వసతి అందించేలా చర్యలు తీసుకోవాని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక కార్యక్రమాలలో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టం అంచనాలను అధికారులు తుఫాన్ అనంతరం రూపొందించాలన్నారు. తుఫాన్ అనంతరం వరద నీటిలో మునిగిన పంటను పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు రైతులకు తెలియజేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులను మంత్రి ఆదేశించారు.తెగిన విద్యుత్ వైర్ల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కూలిన విద్యుత్ స్తంభాల స్థానే కొత్త స్తంబాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలు ఇల్లు వదిలి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ బొల్లపల్లి వినూత్న, డిఎస్పీ కె.వి.వి. ఎన్ .వి. ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు కట్టుదిట్టమైన చర్యలు

మొదటిపేజీ తరువాయి

అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న తుఫాన్ బాధితులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుందని, ఆందోళన పడవద్దని మంత్రులు శ్రీనివాస వర్మ, గొట్టిపాటి రవికుమార్ భరోసా ఇచ్చారు.అనంతరం నర్సాపురం మండలం పెద్దమైనవానిలంకలోని పునరావాస కేంద్రాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, జిల్లా ఇన్చార్జి మంత్రి రవికుమార్, నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సందర్శించారు. పునరావాస కేంద్రంలోని ఏర్పాట్లపై తుఫాన్ బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని, ప్రజలు ధైర్యంగా ఉండాలని కేంద్ర మంత్రి కోరారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన వారికి మంచి భోజనం, అల్పాహారం అందించాలని, ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అధికారులను ఆదేశించారు.సముద్రపు కోతకి గురవుతున్న పెద్దమైనవాని లంక తీర ప్రాంతాన్ని పరిశీలించారు. సముద్రపు కోత నివారణకు జరుగుతున్న అడ్డుకట్ట పనుల పురోగతిని నరసాపురం ఆర్డీవో దాసిరాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాయని,జిల్లాలో మొగల్తూరు మండలంలో 8, నరసాపురం మండలంలో 8 చొప్పున మొత్తం 16 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం కూడా నరసాపురం ప్రాంతానికి చేరుకుందని తెలిపారు.రాష్ట్రంలో తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీకి ఫోన్లో తెలిపారని, తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారని కేంద్రమంత్రి తెలిపారు. అనంతరం వేములదీవి వెస్ట్, ఈస్ట్ గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఈ పర్యటనలో మంత్రుల వెంట ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



పాలకొల్లు,మేజర్‌న్యూస్: పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం ఏడవ రోజు సందర్భంగా సుమారుగా 1500 మంది భక్తులు దర్శనం చేసుకున్నారు, వివిధ పూజలు మూలంగా , సప్త సోమవారం పూర్తి చేసుకున్న వారికి సహస్రనామార్చన పూజలు సందర్భంగా 6000 రూపాయలు ఆదాయం చేకూరినట్లు కార్యనిర్వాహనాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ తెలిపారు,

# ఏలూరులో తూర్పువీధి శ్రీగంగానమ్మ అమ్మవారి జాతరకు శ్రీకారం



ఏలూరు,మేజర్ న్యూస్: ఈనెల 31వ తేదీ కార్తీక శుద్ధ దశమి శుక్రవారం ఉదయం 9:59 నిమిషాలకు అమ్మవారికి ముడుపు కట్టుట,అనంతరం పందిరి రాటవేయుట కార్యక్రమం పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించిన జాతర కమిటి నిర్వాహకులు. చిన్న పెద్ద, పేద ధనిక, వంటి ఎలాంటి తారతమ్యాలు లేకుండా జనంతో జరిగే ఈ జాతర కార్యక్రమంలో భక్తులు అంతా స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ జాతర కమిటి నిర్వాహకులు పిలుపు నిచ్చారు.శతాబ్ద కాలం పైగా ఏలూరు పురప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న తూర్పు వీధి శ్రీ గంగానమ్మ అమ్మవార్ల జాతర పురస్కరించుకుని ఈనెల 31వ తేదీన అమ్మవారికి ముడుపు కట్టుట,పందిరి రాట వేసే కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతర కార్యక్రమాలు మొత్తం ఎంతో శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామని,గంగానమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ జాతర నిర్వహిస్తున్నామని, భక్తులంతా పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతర కన్వీనర్ వంకినేని భాను ప్రకాష్, సహ వంకినేని సాయి బాబా,కిరణ్ కుమార్,మహేంద్ర ,ఆహ్లాద ,ముసునూరు బాలాజీ, కలగర శివరామ కృష్ణ ప్రసాద్, వంకినేని రఘు కుమార్,మారం అను,వీవర్స్ కమిటీ సభ్యులు,వివిధ సంఘాల నాయకులు,ప్రతినిధులు,నగర ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పార్థసారథి విస్తృత పర్యటన

మొదటిపేజీ తరువాయి

మంత్రి రూ.1లక్ష మంజూరు చేశారు. మొంథా తుఫానునే పథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆదేశించారు. కట్ట తెగిపోయిన చెరువుల వద్ద తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు తుఫానుప్రభావం ఏవిధంగా ఉండబోతుంది ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశం చారు.ప్రజలంతా సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని, అధికారులు చెప్పే సూచనలు తూచ తప్పకుండా పాటించాలని కోరారు. తుఫాను తీరందాటి,వాతావరణం అనుకూలించే వరకు ప్రజలంతాఅప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రజలకు అందించాల్సిన సహాయ సహకారాలపై మంత్రి స్థానికులకు వివరించారు. నియోజక వర్గంలో ఆస్తిపంట నష్టంపై పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదిక తుఫాను తదనంతరం సమర్పించాలని అధికారులకు సూచించారు. పోలీసు రెవిన్యూ, పంచాయతీరాజ్ ఆర్అండ్‌బి అధికారులు ఎప్పటికప్పుడు గట్లు తెగిన చెరువుల వద్ద నిఘా పెట్టాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహశీల్దార్,మండలస్థాయి అధికారులు, స్థానిక అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుటేరులో ప్రమాదకర పరిస్థితులు లేవు

మొదటిపేజీ తరువాయి

ఎంపీ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాసం పొందుతున్న వ్యక్తులకు ఆహారపొట్లాలు పంపిణీ చేశారు.సాయంత్రం ముదినేపల్లి మండలం పెనుమల్లి గ్రామంలో కూటమి పార్టీల కార్యకర్తలతో భేటీలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తుఫాను సహాయ చర్యల్లో పాల్గొనాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.?.. అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800-233-1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ ౦91 96181 94377, ౦91 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ తెలిపారు.

# తుఫాన్ ఎదుర్కొనేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్అన్నారు. మంగళవారం కైకలూరునియోజకవర్గంలోని తీరప్రాంత గ్రామాల లో మంత్రి విస్తృతంగా పర్యటించారు.ఈపర్యటనలో ఆయనతో పాటు ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. కైకలూరు, మండవల్లి మండలంలోని కొల్లేరు తీర ప్రాంత గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరా వాసకేంద్రాల్లో వసతిసౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండవలసిన అవసరంఉందని ఆయన అధికారులను ఆదేశిం చారు.పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న తుఫాన్ బాధితులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుందని, ఆందోళన పడవద్దని భరోసా ఇచ్చారు.పెద్దల్ల గాడివద్ద దట్టంగా పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని డ్రైనేజ్ అధికారులను ఆదేశించారు.మండలం లో చేపట్టిన సహాయక చర్యకు గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆర్డీఓ అంబరీష్ ,తహసిల్దార్ గోపాల్,రెవిన్యూ సిబ్బంది నాయకు లు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు ఫోన్

మొదటిపేజీ తరువాయి

వర్మ,రాష్ట్ర విద్యుత్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి ఎప్పటి కప్పుడు తుఫాను పరిస్థితులను సమీక్షిస్తున్నారు.ప్రజలు ఏ విధమైన ఆందోళన చెందవద్దని, అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని వారు తెలిపారు.

# చింతలపూడి ఎఎంసి చైర్ పర్సన్‌గా చీదరాల దుర్గా పార్వతి

**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్:** చింతలపూడి ఎఎంసి చైర్ పర్సన్‌గా జనసేన పార్టీకి చెందిన చీదరాల దుర్గా పార్వతిని నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 20 మందితో కూడిన సభ్యులతో ఏడాది కాల పరిమితితో మార్కెటింగ్ శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గౌరవ అధ్యక్షులుగా ఈ కమిటీకి వ్యవహరించనున్నారు. వైస్ చైర్మన్‌గా జంగారెడ్డిగూడెంకుచెందిన టిడిపి సీనియర్ నాయకులు మారిశెట్టి వీర వెంకట సత్య నారాయణ నియమితులయ్యారు. ఎఎంసి కమిటీ మెంబర్లుగా మాదాసు దినకర్ కిషోర్, దండే పద్మ,మండవ నాగేంద్ర ప్రసాద్,గెడ్డం శ్రీను,డోలా విజయ్ బాబు,చెలికాని కిరణ్, మరిడి రాంబాబు,చిలవరపు ఇంద్రాణి,వల్లభనేని అనసూయ, పాకనాటి అంజి బాబు,సత్యవరపు వెంకటేశ్వరరావు,పోకల శ్రీజయ భాగ్యలక్ష్మి, మీరా జాపరాలీ సయ్యద్,వీరితో పాటు నలుగురు ఇతరులను నియమించారు. వారిలో చింతలపూడి మండలం పోతునూరు,పిఎసిఎస్ చైర్ పర్సన్, చింతలపూడి అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, కామవరపుకోట మండలం రావికంపాడు సర్పంచ్,జిల్లా అగ్రిట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా వారిని సభ్యులుగా నియమించారు.



ఈ కమిటీలో నియోజకవర్గంలోని నలుగురు మండలాలు చింతలపూడి, కామవరపుకోట, లింగపాలెం, జంగారెడ్డి గూడెం మండలాలకు ప్రాధాన్యత లభించింది. ఈ కమిటీ చైర్ పర్సన్ దుర్గా పార్వతితో సహా నలుగురైదుగురు మహిళలకు మెంబర్లుగా ప్రాతినిధ్యం దక్కటం విశేషం.

# జనసేనకు దక్కిన ఏఎంసీ చైర్మన్ పదవి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** చింతలపూడి ఎఎంసి చైర్ పర్సన్ గా రాష్ట్ర ప్రభుత్వం జనసేన చింతలపూడి మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు సతీమణి దుర్గా పార్వతిని నియమించింది. కూటమి ప్రభుత్వంలో ప్రధాన మిత్రపక్షమైన జనసేన పార్టీకి ఈ పదవి లభించినందులకు చింతలపూడి నియోజకవర్గంలోని జనసేన పార్టీ శ్రేణులు ఆనందోత్సవాలలో ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రధాన నామినేషన్ పదవులు కొన్నిటిని జనసేనకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకొంది. ఈ పదవి కోసం పలువురు టిడిపి నాయకులు విశ్వ ప్రయత్నం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు నామినేషన్ పోస్టుల భర్తీలో గతంలో తాను ఇచ్చిన మాట ప్రకారం జనసేన పార్టీకి కేటాయించారు. జనసేన మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో కూటమి అభ్యర్ధుల విజయం కోసం అవిరళ కృషి చేశారు. దీంతో మధుబాబు సతీమణి దుర్గా పార్వతికి ఈ పదవి లభించింది. దుర్గా పార్వతి రైతు కుటుంబం నుండి వచ్చారు. ఈమె ఇంటర్ వరకు చదివారు. ఇప్పటికి పదిమంది వరకు చైర్మన్ పదవిని అలంకరించారు. టిడిపి ప్రభుత్వంలో ప్రప్రధమంగా మహిళ అయిన దుర్గా పార్వతికి చైర్మన్ పదవి పొందటం విశేషం. సోమవారం ప్రభుత్వం నుండి ఏఎంసీ పాలకవర్గం నియమిస్తూ జీవో రావటం జరిగింది.

ముంథా తుఫాను అనంతరం వచ్చే నెలలో జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రులు,ప్రముఖుల సమక్షంలో చైర్ పర్సన్ చీదరాల దుర్గా పార్వతి, మధుబాబు ప్రమాణ స్వీకారం చేస్తారని,మేజర్ న్యూస్ డివిజన్ ప్రతినిధికి సమాచారం ద్వారా తెలిసింది.పలువురు మంగళవారం చీదరాల మధుబాబుకు, చైర్ పర్సన్ దుర్గా పార్వతికి అభినందనలు తెలిపారు.

# జంగారెడ్డిగూడెం మండలంలో పునరావస కేంద్రాలు ఏర్పాటు





జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:జంగారెడ్డిగూడెం మండలంలో ని పలు గ్రామాల్లో మంగళవారం మొంథా తుఫాన్ పరిస్థితిని పరిశీలించడానికి అధికారులు విస్తృతంగా పర్యటించారు వేగవరం గ్రామంలోని మత్సకారుల కాలనీని కూడా పరిశీలించారు మండలంలో తుఫాన్ బాధితుల కోసం ఐదు చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాట్లు చేశామని తెలిపారు. తుఫాన్ ప్రభావానికి ఎవరైనా గురైతే తనకు సమాచారం ఇవ్వాలని అధికారులతో పాటు జడ్పిటిసి పోల్నాటి బాబ్జి కోరారు ఇప్పటికే లక్కవరం, పేరంపేట పునరావాస కేంద్రాలకు తుఫాను బాధితులను తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం తుఫాన్ పరిస్థితిలపై అప్రమత్తంగా ఉన్నట్లు తహసిల్దార్ స్లీవాజోజి,సీఐ సుభాష్ ,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో గ్రామాలలో అన్ని ప్రాంతాలను సందర్శించామని తెలి పారు. లక్కవరం మైసన్నగూడెం కాలువల వద్ద రాకపోకల నియంత్రణకు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## మొంథా తుఫాన్ బాధితులకు వైఎస్సార్‌సీపీ అండ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ నాయకులు జెట్టి గురునాధరావు, చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, పట్టణ అధ్యక్షులు కర్పూరం గుప్తా ఆధ్వర్యంలో మంగళ వారం మొంథా తుఫాన్ బాధితులకు అండగా నిలిచారు. పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఇబ్బంది కలుగకుండా పార్టీ తరపున బత్తిన చిన్నా కళ్యాణ మండపం వద్ద తుఫాను బాధితులకు షెల్టర్ భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. తుఫాను బాధితులు ఎవరైనా ఉంటే మున్సిపాలిటీని సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## తుఫాను ప్రభావంతో విరిగిపడిన భారీ వృక్షాలు





**నర్సాపురం, మేజర్ న్యూస్ :** తుఫాను తీరం దాటకముందే మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో భారీ వృక్షాలు నేల కొరిగాయి. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. కొన్ని గ్రామాల్లో విద్యుత్ స్తంభాల కూడా విరిగిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుండి ఈదురు గాలులు వేయటంతో పట్టణంలోని 25 వ వార్డు, పడుగుల తోటలో భారీ వృక్షాలు నేలకొరిగాయి. వైయస్ పాలెంలో కొబ్బరి చెట్లు పడిపోయాయి. ఎల్బీ చర్లలో పురాతనమైన చింత చెట్టు రోడ్డుకి అడ్డంగా పడిపోయింది. అనేక గ్రామాల్లో చెట్లు విరిగి పడుకోవడం వల్ల విద్యుత్కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారులు వర్షంలో కూడా పునర్నిర్మాణ పనులు చేపట్టారు. జూనియర్ లైన్మెన్లు విద్యుత్ పునరుద్ధరణ పనిలో నిమగ్నమయ్యారు. కరెంటు స్తంభాలు పడిపోవటం వల్ల విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సమయం పడుతుందని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. కొన్ని గ్రామాల్లో వైర్లు పైన పడిన చెట్టు కొమ్మలను అధికారుల దగ్గరుండి తొలగించారు.

## విశ్రాంత విద్యుత్తు అధికారి 'పంచకర్ల' సహకారంతో బిక్ష



**టి.నర్సాపురం, మేజర్ న్యూస్:** బండి రేవు దగ్గర గల ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో రాంబాబు గురు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప పీఠం వద్ద మంగళవారం విశ్రాంత విద్యుత్ అధికారి ఏఈ పంచకర్ల సత్య నారాయణ సహకారంతో అయ్యప్ప మాల ధరించిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేసినట్లు గురుస్వామి తెలిపారు.ఈ సందర్భంగా మోహన్ స్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా ఆంజనేయ స్వామి సన్నిధిలో పీఠము ఏర్పాటు చేసి అయ్యప్ప దీక్ష చేపట్టినస్వామి అందరికీ దాతల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. దీక్షలు చేపట్టిన స్వాములు కొరకు నూతనముగా భవనాన్ని నిర్మించి అందులో అయ్యప్ప పీఠం ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు తోపాటు బిక్ష కూడా ఈ భవనంలోనే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. స్వామి సన్నిధిలో చేసిన ప్రతి కార్యక్రమం దాతల సహకారంతో చేస్తున్నామని ఇక్కడ చేయవలసిన పనులు కొన్ని మిగిలి ఉన్నాయని త్వరలో భక్తులు సహకారంతో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ రకాల మాల ధరించి దీక్ష చేపట్టిన భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఆర్‌పీ ఫోర్స్ ఇండియా 6వ వార్షికోత్సవ వేడుకలు

**రాజమండ్రి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** క్రైస్తవ సమాజ పరిరక్షణే ధ్యేయంగా భారతదేశ వ్యాప్తంగా అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేస్తున్న క్రైస్తవ హక్కులు ,పరిరక్షణ దళం 6వ వార్షికోత్సవ వేడుక ఇటీవల రాజమండ్రి పట్టణం, కొంతమూరు,క్రీస్తు సంఘం మందిరంలో జరిగింది.ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటి ఎమ్.ఎల్.ఎ. ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఇండియా చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ.ఈసంస్థ చేపడుతున్న పోరాటం క్రైస్తవ సమాజానికి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునే క్రమంలో పనిచేస్తుంది అన్నారు. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమం లో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మైనారిటీ ఆఫీసర్ సునీల్ మాట్లాడుతూ. మైనారిటీ విభాగంలో నావంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది,ఎ.పి.బార్ అసోసియేషన్ మెంబర్ ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ క్రైస్తవ హక్కుల కొరకు పోరాడటం ఒక వైపు అయితే రెండవ వైపు రాజ్యాంగం కల్పించిన హక్కులు గురించి తెలుసుకోవడం ఈ రెండు కూడా ప్రతి క్రైస్తవుని బాధ్యత అని, క్రైస్తవ సమాజానికి.చాలా అవసరం అని తెలిపారు.టిడిపి పార్టీ రాష్ట్ర సెక్రటరి కాశినవీన్ మాట్లాడుతూ క్రైస్తవ సమస్యలు పరిష్కారం కొరకు ముందుండి సహకారం అందిస్తానని తెలిపారు. ఫౌండర్ అండ్ చైర్మన్ బ్రదర్ జి.పాల్ ప్రసాద్.మాట్లాడుతూ క్రైస్తవ సమాజానికి ప్రొటెక్షన్‌గా ఈ ఫౌండేషన్ ఆరు సంవత్సరాల నుంచి 12 రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని తెలియ వేశారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్ కే సైలాస్, రిటైడ్ డి ఎస్ పి పాపారావు.లీగల్ అథారిటీ సర్వీస్ నెంబర్ సరోజినీ భాస్కర్ . ఏపీ.క్రిస్టియన్ జె.ఏ.సి.అధ్యక్షులు బ్రదర్ జేమ్స్ కుంపట్ల. ఓ.బి సి సి.అధ్యక్షులు రెవరెండ్ హోని జాన్సన్. రెవరెండ్ సుధాకర్ పాల్.నేషనల్ జనరల్ సెక్రటరి రెవ.ఎమ్. లాజరస్.నేషనల్ ట్రెజరర్ రెవ.విజయకుమార్, నేషనల్ లీడర్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రెవ.పి.యమ్.రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు రెవ. పి.స్వరూప్ ఏ పి.రాష్ట్ర జనరల్ సెక్రటరి రెవ.విజయకాంత్ ఏపి.సి ఆర్ పి ఫోర్స్ ఇండియా స్టేట్ లీడర్స్,ఏడు రాష్ట్రాల సి.ఆర్.పి ఫోర్స్ ఇండియా రాష్ట్ర ఇన్ ఛార్జ్‌లు. లోకల్ క్రైస్తవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌పై అధికార యంత్రాంగం ప్రతిక్షణం అప్రమత్తం




## ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అత్యవసర సమీక్ష

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం రాత్రి మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి,ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అత్యవసర సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ రాత్రికి తుఫాన్ తీరం దాటుతోందని వాతావరణ శాఖ తెలియజేసిందని, ప్రభావిత ప్రాంతాల్లో ఇంకా మిగిలి ఉన్న బాధితులను పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తప్పక తరలించాలన్నారు. విపత్తు ముందు, విపత్తు తర్వాత అధికారులు పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉండాలన్నారు. రహదారులపై గండ్లు పడటం, చెట్లు కూలడం, ముంపు ప్రాంతాలు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు.స్థానిక యువత,ఎస్డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయంగా పనిచేయాలని, విపత్తు నిర్వహణ విధులలో సమర్థవంతంగా పనిచేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. 54 పునరావాస కేంద్రాలకు 1937 మందిని తరలించామని, వారికిభోజన, వసతి సదుపాయాలను కల్పించామన్నారు. పునరావాస కేంద్రాలలో వైద్య శిబిరాలతో పాటు,మరో 148వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే 318 గర్భిణీలను దగ్గరలోకి పిహెచ్ సిలకు తరలించామన్నారు. ఇంచార్జ్ మంత్రి మనోహర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి గూగుల్ మీట్ ద్వారా జిల్లాలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, బడేటి రాధా కృష్ణయ్య (చంటి), శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, డా.కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకట్రాజులతో మాట్లాడి ఆ నియోజకవర్గాలు ప్రస్తుత పరిస్థితిని,ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన మంత్రి,జిల్లా కలెక్టర్

స్థానిక కలెక్టరేటులోని కంట్రోల్ రూమ్ ను పరిశీలించి,అధికారులకు ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలను జారీ చేశారు. తుఫాన్ తీరం దాటే సమయంలో విపరీతమైన వేగంతో గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ఏటువంటి ఫోన్ కాల్స్ వచ్చినా వెనువెంటనే స్పందించి తక్షణ సహాయ కార్యక్రమాలను అందించాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫోన్ కాల్స్ రిజిస్టర్లను పరిశీలించారు. టీవీల్లో తుఫాన్ ప్రభావిత దృశ్యాలను వీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టర్ యం.జె. అభిషేక్ గౌడ్,జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** దళితుల అభ్యున్నతి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం అంబేద్కర్ జగజ్జీవన్ రామ్, పూలే ఆశయాలతో ఉద్భవించిన పార్టీ టిడిపి. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ దళితుల సంక్షేమానికి 30 ఏళ్లు ముందే ఆలోచించిన విజన్ రీ లీడర్ చంద్రబాబు అని పలువురు శాసనసభ్యులు,టిడిపి పాలకమండలి సభ్యులు వెల్లడించారు. మడకశిర నియోజకవర్గం బేగార్ల పల్లెలో స్థానిక శాసనసభ్యులు,టిడిపి పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ జీ.తిప్ప స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత పండుగ వాతావరణంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు పదిమంది దళిత ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన నాయకులకు మడకశిర ప్రజలు గజమాలతో పూర్ణకుంభాలతో ఘన స్వాగతం పలికారు. తమ అభిమాన నాయకులపై పూల వర్షం కురిపించారు. జై భీమ్ జోహార్ జగజ్జీవన్ రామ్ అనే నినాదంతో మడకశిర నియోజకవర్గం మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ మడకశిర అభివృద్ధి ఎం ఎస్ రాజు తోనే సాధ్యం అన్నారు. మడకశిర ప్రజలు మాపై చూపిన ప్రేమ అభిమానం మరువలేనిదన్నారు. నియోజకవర్గాన్ని రాజు బాగా అభివృద్ధి చేస్తున్నారు. డాక్టర్ అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రామ్ దళిత అభ్యున్నతి కోసం చేసిన త్యాగాలను మరవద్దని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ కోరారు.

# 9 వేల మంది లోతట్టు ప్రాంత ప్రజలను తరలించేందుకు 44 పునరావాస

## కేంద్రాలు ఏర్పాటు –జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి



**భీమవరం,మేజర్ న్యూస్ :** అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ తో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రాణనష్టం,ఆస్తినష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ముందస్తు జాగ్రత్తలు,సహాయక చర్యలు, పునరావాసం, నష్టం అంచనా అనే అంశాలపై అధికారులు ఫోకస్ పెట్టాలన్నారు. కాల్వలు,చెరువులకు గండిపడకుండా చూడాలని, నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి, కొనరావాస కేంద్రలకు తరలించాలన్నారు. తీరం దాటిన తర్వాత కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. పునరావాస శిబిరాల్లో ఉండేవారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకో వలన్నారు. విజయవాడ,ఏలూరు, భీమవరం వంటి ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ ప్రభావిత జిల్లా కలెక్టర్లు ప్రతి గంటకూ తుఫాన్ బులెటిన్ రిలీజ్ చేయాలి, మీడియాకు వాస్తవ పరిస్థితిని వివరించాలని సిఎం సూచించారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పశ్చిమ గోదావరి జిల్లాలో తుఫాను ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరిస్తూ జిల్లాలో ప్రస్తుతం అంచనా వేసిన వర్షపాతం కంటే తక్కువగానే నమోదు అయిందని, కాకపోతే గాలులు వేగం పెరిగిందని తెలిపారు. కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లాలోని శాసన సభ్యులు,ఏపీఐఐసీ ఛైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు,అందరూ క్షేత్ర స్థాయిలో తుఫాన్ పరిస్థితులను పర్యవేక్షించడం జరుగుచున్నదని వివరించారు. జిల్లాలోని భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం నియోజకవర్గాల్లోని మండలాల్లో 44 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు 9 వేల మందిని పునరవాసి కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా తీర ప్రాంతంలోని 8 గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఇప్పటికే 17 గ్రామాలు నీటి తాకిడికి గురయ్యాయని తెలిపారు.ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్ తో పాటు, జనరేటర్లు తదితర ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

# ఏలూరు డిపోలోని ఏడిసిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

## పెట్రోల్ బంక్‌లో జరిగిన ఆర్థిక లావాదేవీల అవకతవకలపై తక్షణమే విచారణ జరపాలి

**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు ఆర్టీసీ డిపోలో ఏడీసీగా పనిచేస్తున్న జగన్నాథం బాలరాజు బాబు ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బహుజన నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం వారు డిపో మేనేజర్, డిపిటిఓ అధికారికి వినతి పత్రం అందజేశామని ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ ఎదురుగా గల ఆర్టీసీ పెట్రోల్ బంకులో జరిగిన ఆర్థిక లావాదేవీలలో, నిధుల వ్యవహారంలో జగన్నాథం బాలరాజు బాబుకు ఎటువంటి సంబంధం లేకపోయినా అందుకు బాధ్యుడని ఆరోపిస్తూ, భారీ స్థాయిలో లక్షలాది రూపాయలు రికవరీ చేయాలంటూ డిపో మేనేజర్ ఒత్తిడి చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. పెట్రోల్ పోయించుకునే వినియోగదారులు చేసిన గూగుల్ పే, ఫోన్ పే ఇతర లావాదేవీల లో అవకతవకలు జరిగాయంటూ, అందుకు బాలరాజు బాబు కూడా బాధ్యుడంటూ విధులకు రానీయకుండా ఆపడం ఏమిటి?అని ప్రశ్నించారు. ఫోన్ పే, గూగుల్ పే లావాదేవీలు ఆర్టీసీ యాజమాన్యానికి సంబంధించినవని,ఆ డబ్బులు ఏడిసిగా పని చేస్తున్న బాలరాజు బాబు ఎలా డ్రా చేస్తాడని, ఏ విధంగా ఏవిధంగా బాధ్యుడని అధికారులకు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. 2022 నుండి తనను ఇక్కడ నుండి బదిలీ చేయాలని కోరుతున్న ఎందుకు స్పందించలేదని వారు ప్రశ్నించారు. ఈ విషయాన్ని విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు దృష్టికి కూడా తీసుకువచ్చామని తెలిపారు. ఏలూరు ఆర్టీసీ డిఎం, డిపిటిఓ వెంటనే ఏడీసీని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే విజయవాడలోని ప్రధాన ఆర్టీసీ కేంద్రంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను కలిసి వాస్తవాలు వివరిస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు డిఎం,డిపిటిఓకు వినతి పత్రాలు కూడా అందజేశామని బహుజన నాయకులు ఎస్ కె.ఫరీద్ ఖాసిం, దేవరపల్లి రత్నబాబు, బలారపు భాస్కరరావు, జే. నాగన్న తెలిపారు.

# చెట్టు కొమ్మ విరిగిపడి వృద్ధుడికి గాయాలు



**పాలకొల్లు.మేజర్‌న్యూస్,** మండలం లో దగ్గులూరు గ్రామం గవరపేట వెళ్ళు రోడ్డులో గల నిద్ర గన్నేరు చెట్టు కొమ్మ తుఫాను ఈదురు గాలులకు విరిగి కలిదిండి రామ రాజు తలపై పడి గాయమైంది. వీరిని అంబులెన్స్‌లో పాలకొల్లు గవర్నమెంట్ హాస్పిటల్‌కి వైద్యం నిమిత్తం తరలించారు,

# పునరావస కేంద్రాలకు వచ్చేందుకు నిరాకరిస్తున్న ప్రజలు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** జీవించేది కాల్వ గట్టుపైనే మాతో పాటు మూగజీవులు మేక ,కోడి, గొర్రెలు, గేదలు, వదిలేసి మేము వచ్చేందుకు మేం సిద్ధంగా లేము. అంటూ మండల ఇన్చార్జి తాసిల్దార్ఎలియమ్మకు నిరాకరించారు మేము ఇంటి దగ్గర ఉండగానే దొంగలు వచ్చి మేకలు తాళ్లు విప్పుకుని వెళ్ళిపోతున్నారని వీటిని వదిలి వస్తే మాకు నష్టం వాటిల్లుతుంది పిల్లి కోల్పోతే అది వాటితో పాటు మేము చస్తాం అంటూ గోడు విన్నవించుకున్నారు ఎట్టకేలకు వాటికి మీకు మేము రక్షణగా ఉంటాం పునరావస కేంద్రానికి తరలిరండి కానీ ఒప్పించి ఆటో ఎక్కించి పునరావస కేంద్రాలకు తీసుకువచ్చేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. పాలమూరు పునరావస కేంద్రానికి 50 మందిని అధికారులు తరలించారు. ఆమె వెంట కూటమి నాయకులు ఆళ్ల జానకి రామయ్య రాష్ట్ర నూర్ భాషా మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్ అలీ జిన్నా పాలమూరు సొసైటీ అధ్యక్షులు కండిబోయిన శ్రీనివాస్, జనసేన గ్రామ అధ్యక్షులు తోరం వెంకన్న బాబు క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా తుపాను ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి




**జిల్లాలో ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా చర్యలు**
**కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ,జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ వశిష్టసమావేశమందిరంలో మంగళ వారం మొంథా తుఫాన్ సందర్భంగా జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షలో కేంద్రం ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ హాజరై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో తుఫాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలను శాఖల వారీగా మంత్రికి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తాను కేంద్రం ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తో కలిసి నరసాపురం ప్రాంతంలోని కొన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించానని యంత్రాంగం తీసుకునే చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యపుతిప్ప,వేముల దీవి గ్రామాలకు చెందిన ప్రజలను అవసరమైతే నరసాపురం పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడైతే విద్యుత్ సమస్యలు తలెత్తుతాయో అక్కడ ఎలక్ట్రికల్ పోల్స్, సిబ్బందిని, వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలుపుదల,హెచ్చు తగ్గులపై ప్రజలకు ఎస్ఎంఎస్ మెసేజ్ లు, కేబుల్ టీవీల ద్వారా ప్రజలకు తెలియ జేయాలన్నారు. తుఫాన్ అనంతరం పునరావాస కేంద్రాలుగా ఉపయోగించిన భవనాలు, పాఠశాలలను పూర్తిస్థాయిలో శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను తీరం దాటే వరకు24 గంటలు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ ఎం.రామనాథ రెడ్డి, సిపిఓ కె.శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ గీతాబాయి, వివిధ శాఖల శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తుపాను ప్రభావంతో భారీ వాహనాల రాక పోకలు తాత్కాలిక నిషేధం

**జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి**



**ఏలూరు, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంబంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాను తీరం దాటే సమయంలో సంభవించే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ కీలక ప్రకటన చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత దృష్ట్యా,జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారులు,రాష్ట్ర రహదారులు భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని నిర్ణయించారు. తుపాను కారణంగా బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఈ సమయంలో భారీ వాహనాలు రోడ్లపై ప్రయాణించడం వలన అవి నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరిగి ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. లారీలు, ట్రైలర్లు,భారీ బస్సులు మొదలైన డ్రైవర్లు,యజమానులు పోలీసు యంత్రాంగం ఈ ఆదేశాన్ని పాటించి,ప్రమాదం పూర్తిగా తగ్గేంత వరకు తమ వాహనాలను సురక్షిత ప్రాంతాలలో నిలిపివేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజలు,ముఖ్యంగా వాహనదారులు, ఈ అత్యవసర సమయంలో పోలీసులకు సహకరించి, రక్షణ చర్యలలో పాలుపంచుకోవాలని తెలియ చేశారు. తుపాను పరిస్థితులు మెరుగుపడగానే, వాహనాల రాకపోకలను పునరుద్ధరిస్తామని ఎస్పీ తెలియజేశారు. అత్యవసర సహాయం కోసం డయల్ 112 ను సంప్రదించాలని ఎస్.పి కిషోర్ తెలిపారు.

## అంతర్జాతీయ పొగాకు రైతుల దినోత్సవం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం టుబాకో బోర్డుల సముదాయం పొగాకు రైతులు ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ పొగాకు రైతుల దినోత్సవం జరిగింది. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద పొగాకు ఉత్పత్తి దారుగా అంతర్జాతీయ పొగాకు రైతుల దినోత్సవం పురస్కరించుకొని స్థిరమైన పొగాకు, సుస్థిర జీవన ఆదాయం అనే నేపథ్యంలో జంగారెడ్డిగూడెంలో అంతర్జాతీయ పొగాకు రైతుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది.

ఫెరడేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఫార్మర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ టుబాకో సహకారంతో ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక,తెలంగాణ అంతట పొగాకు వేలం కార్యక్రమాలను జరుపుకున్నారు. ఈ వేడుకలలో రైతు సమావేశాలు, అవగాహన సదస్సులు,జాతీయ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి తదితర అంశాల గురించి రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘాల నాయకులు గూడూరి నాగరాజు, సత్రం వెంకటరావు,కూచిపూడి రమేష్,కోడవాటి వాసు దేవరావు,తదితరులు హాజరయ్యారు.

# ముంథ తుఫాన్ కారణంగా బలమైన ఈదురు గాలులు





**పలుచోట్ల నేలకొరిగిన చెట్లు విద్యుత్ స్తంభాలు**
**విద్యుత్ సరఫరాకు అంతరాయం**
**నిలిచిపోయిన ట్రాఫిక్ యుద్ధ ప్రాతిపదికన చెట్లు తొలగింపు**

**పెనుమంత్ర, మేజర్ న్యూస్** :మొంథా తుఫాన్ కారణంగా తీరాన్ని సమీపిస్తున్న కొలది బలమైన ఈదురు గాలులు విస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ అమలాపురం మధ్య తుఫాను తీరం దాటుతుందని కారణంగా బలమైన ఈదురు గాలులకు పెనుమంత్ర మండలంలోని నెగ్గిపూడి రామాలయం వద్ద కొబ్బరి చెట్టు విరిగిపడి విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. బ్రాహ్మణ చెరువు మార్టేరు రహదారిపై బ్రాహ్మణ చెరువు వద్ద చెట్టు పడటంతో విద్యుత్తు లైన్లో తెగిపడి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన చెట్లు తొలగించారు. నత్తా రామేశ్వరం శివారు పాలి వెళ్లే రోడ్లో ఊబ చెరువు వద్ద చెట్టు విరిగిపడటంతో విద్యుత్తు లైన్లో తెగిపడ్డాయి. విద్యుత్కు అంతరాయం కలిగింది. పెనుమంత్ర మండలం పొలమూరులో జమ్ము చెరువు గట్టున కొబ్బరి చెట్టు చింత చెట్టు విరిగిపడటంతో విద్యుత్ తీగల తెగపడ్డాయి. బ్రాహ్మణ చెరువు ఇరిగేషన్ కార్యాలయం వద్ద నిద్ర గన్నేరు చెట్టు ఇరిగేషన్ కార్యాలయం పైకి నేలకొరిగింది. విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ లైన్లను పునరుద్ధరించారు.

## అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ మొగల్తూరు ప్రాజెక్టు పరిధిలోని 8 అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మొగల్తూరు ప్రాజెక్టు అధికారి బి ఊర్మిళ తెలిపారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మొగల్తూరు లోని గోడ వారి పేట, గరువు పల్లవ పాలెం లో అవకాశం ఉన్నట్లు తెలిపారు. నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామం నక్క వారి పేట, ఎల్ బి చర్ల గ్రామంలోని బైనపాలెం, తూర్పు తాళ్ళు మెయిన్, పసలదీవి, సరిపల్లి గురువు, చినమామిడిపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో అవకాశం ఉన్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తుదారులు స్థానికులై వివాహితులై ఉండవలెనని, 21నుండి 35 సంవత్సరాల లోపు ఉండవలెను అన్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి గా ప్రభుత్వం నిర్ణయించిందని, అదనపు విద్యార్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. వికలాంగత్వం తక్కువగా ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, 5-11-2025 తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తులు నేరుగా అందజేయవలెనని ఆమె తెలిపారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు స్వీకరింపబడవని పిఓ ఊర్మిళ తెలిపారు. దరఖాస్తు తో పాటు విద్యార్హత, ఆధార్, భర్త చనిపోతే మరణ ధ్రువీకరణ పత్రం తదితర వాటిని జమ చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## తీర ప్రాంత గ్రామాల్లో వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి పర్యటన



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్** : నియోజకవర్గంలోని నరసాపురం మ ఒడలం బియ్యపుతిప్ప, వేముల దీవి, పీఎం లంక, మొగల్తూరు మండలంలోని పలు తీర ప్రాంత గ్రామాల్లో వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు పర్యటించారు. మంగళవారం తుఫాను తీవ్రత అధికంగా ఉన్న ఈ గ్రామాల్లో పర్యటించి పునరావాస కేంద్రాల్లో నివాసం ఉంటున్న వారితో మాట్లాడారు. ఎవరో అధైర్య పడవద్దు. ఏర్పాట్లు అన్ని సక్రమంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ప్రజానీకమంతా పునరావాస కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు, దొంగ మురళీకృష్ణ, తిరుమణి నాగరాజు, తిరుమణి రామకృష్ణంరాజు, మైలబత్తుల శ్రీనివాస్, అడ్డాల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఏపీఐఐసీ చైర్మన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ కారణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలుమేరకు పశ్చిమగోదావరి జిల్లాలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ పర్యవేక్షించి వస్తులను పరిశీలించారు. జిల్లాలోని పలు పునరా వాస కేంద్రాలలో గల వసతులను సౌకర్యాలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. వీరితో టీడీపీ రూరల్ మండలం అధ్యక్షులు మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

# మా నాయకుడు డిఎన్ఆర్‌పై అవాకులు చవాకులు పేలితే సహించేదే లేదు

**దళితుల విషయంలో రెండు నెలలు జైలు జీవితం గడిపిన నీకు బుద్ధి రాలేదా?**

**రుజువులు ఉంటే నిరూపించాలని వైసీపీ నేతల డిమాండ్**

**కైకలూరు,మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు( డిఎన్ఆర్)పై అవాకులు చవాకులు పేలితే తగిన బుద్ధి చెబుతామని నియోజకవర్గ వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఏలూరు రోడ్డులో దూలం నాగేశ్వరరావు కార్యాలయంలో ఏలూరు జిల్లా వైయస్సార్సీపి పార్టీ అధికార ప్రతినిధి ఏసుబాబు, పత్తిపాడు సర్పంచి బేతపూడి ఏసేవ రాజు, ముంగర నరసింహారావు మండల అధ్యక్షుడు రాము, రామాంజనేయులు ( అంజి) మేజర్ ఏసు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే చేపల చెరువు పై అక్రమంగా చేపలు పట్టించి సొమ్ము చేసుకున్నారు .జనసేన నాయకుడు కొల్లి బాబీని, ఎనకుండి రెచ్చగొట్టి మా నాయకుడు చేపల డబ్బులు ఆరు కోట్లు ఎగ్గొట్టడం జరిగిందని అన్నారు. డిఎన్ఆర్, ఆయన తనయులపై అవినీతి ఆరోపణల చేయటం కాదు,నీ దగ్గర రుజువులు ఉంటే నీరూ పించాలని డిమాండ్ చేశారు. పోల్ రాజ్ డ్రైనేజీ వద్ద పేకాట శిబిరాలు నడిపినప్పుడు నీతో మాట్లాడించే నాయకులు ఉన్నారని వాళ్ళు ఏమీ సుద్దపూసలు కాదని అన్నారు. మీ నాయకులు పేదలను ఆసుపత్రులకు పంపి వైద్యం చేయించుకున్న తర్వాత వారి దగ్గర పర్సెంటేజీలు వసూలు చేయటం లేదా అని ఆరోపించారు. ఇలాగే ప్రెస్ మీట్ లు పెట్టి అబద్ధాలు చెబుతూ ఉంటే నీకు తప్పకుండా దేహశుద్ధి జరుగుతుందని, మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని




మాట్లాడాలని వారు అన్నారు. పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద మద్యం షాపులు, జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, పవిత్రమైన దేవస్థానంను అపవిత్రపరిచి వ్యాపారం చేయటం నీ దుర్బుద్ధికి నిదర్శనం అని తెలిపారు. దళితుల విషయంలో దాదాపు రెండు నెలలు జైలులో గడిపి బుద్ధిగా ఉండాల్సింది పోయి ప్రెస్ మీట్ లు పెట్టి మా నాయకుల్ని విమర్శించటం నీ వక్రబుద్ధి బయట పడుతుందని వారు అన్నారు.నీవు జనసేన పార్టీలో కనీసం నామినేట్ పదవి కూడా లేదు ప్రాథమిక సభ్యత్వంతో పార్టీలో ఉంటూ నీ వెనకున్న నాయకులు ఆడమన్నట్టు, ఆడితే త్వరలోనే నీకు బుద్ధి చెబుతామని వారు అన్నారు. ఆధారాలుంటే తీసుకురా నువ్వెక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాం అంతేగాని అవినీతి ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## తుఫాను కారణంగా రోడ్లపై నేలకొరిగిన వృక్షాలు




**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం పెంటపాడు నుండి దర్శిపర్రి వెళ్లే రహదారిలో రహదారిపై వృక్షాలు నేలకొరిగాయి. కస్పా పెంటపాడు గ్రామంలో తుఫాను వలన విరిగిన భారీ వృక్షం నేలకొరిగింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చెట్లను నరికి ప్రక్కకు తొలగించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పంతం శేఖర్, నరాలశెట్టి సంతోష్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంగా పెనుమంత్ర హై స్కూల్ సెంటర్ ఏర్పాటు



**పెనుమంత్ర, మేజర్ న్యూస్ :**తుఫాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం ,పెనుమంత్ర గ్రామంలో పునరావాస కేంద్రంగా హై స్కూల్ సెంటర్ ని ఏర్పాటు చేసినట్టు ఎంపీడిఓ ఎన్. ఎన్. జె. కృష్ణ మూర్తి, డిప్యూటీ తహసీల్దార్ఎలియమ్మ మంగళవారం ఇక్కడ తెలిపారు.పాత భవనాలు, పూరి, పెంకుటిల్లు లు, రేకుల షెడ్స్
లో నివాసం ఉంటున్న వారికి అవగాహన కలిగించి,ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, బలంగా ఉన్న ఇండ్లు
లోకి స్థానిక అధికారులు వారిని తరలిస్తున్నారని అన్నారు.కాగా స్థానిక ,పెనుమంత్ర గ్రామపంచాయతీ పరిధిలో తుఫాను కు ప్రభావితం అయ్యే బలహీనమైన ,ఇళ్లల్లో నివాసం ఉంటున్న ప్రజలను, కొత్త కాలనీలో, ముంపు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలను, పునరావాస కేంద్రానికి రావాలని, ఇంటింటికి తిరిగి సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, ఉపసర్పంచ్ భూపతి రాజు శ్రీనివాసరాజు ,పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, పంచాయతీ సిబ్బంది చెప్పి, వారికి అవగాహన కలిగించారు.పోలమూరులో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలోని పిల్లలు తుఫాన్ సెలవులు ఇచ్చిన వెంటనే వారి వారి ఇళ్లకు వెళ్ళిపోయారని పూర్తి ఇంచార్జి ఎంపీ డివో కృష్ణమూర్తి తెలిపారు.

## కార్తీకమాస వాలీసుగ్రవ గట్టు ఉత్సవాలు ప్రారంభం




**కామవరపుకోట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కామవరపు కోట శివారు పాతూరు సమీపంలోని వాలీ సుగ్రీవుల గట్టు వద్ద కార్తీకమాస మంగళవారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్థానిక పూజారి పీఎస్ఎల్‌వీ ఆచార్యుల ఆధ్వర్యంలో గట్టు వద్ద తారాదేవి అమ్మవారికి, వాలీసుగ్రీవ, గరుత్మంతులకు పూజలు నిర్వహించారు. శతాబ్దాల చరిత్ర ఉన్న వాలీసుగ్రీవ గట్టు ఉత్సవాలను దశాబ్దంన్నర గ్యాప్ తర్వాత వాలీసుగ్రీవ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్తీకమాసంలో ప్రతి మంగళవారం గట్టు దగ్గర పూజలు నిర్వహిస్తారు. చివరి మంగళవారం అయిన నవంబర్ 18వ తేదీన గట్టు దగ్గర అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నదాన కమిటీ సభ్యులు తెలిపారు.

## కల్వర్టులు పరిశీలించిన పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** డివిజన్ పరిధిలోని వాగులు కల్వర్టుల ను పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావుతో కలిసి మంగళ వారం పరిశీలించారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ మందా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు కల్వర్టులు వాగులు పరిస్థితిని పరిశీలించి ప్రజలకు సరైన సూచనలు అందించాలనే ఉద్దేశంతో అన్ని కల్వర్టులు వాగులను పరిశీలించి వాగుల వద్ద వద్ద గస్తీని ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వరద ప్రభావం ఉన్న ప్రాంతాలలో నీటిలోకి ఎవరు దిగవద్దని సూచించారు. మంగళవారం రాత్రికి ఏజెన్సీ ప్రాంతంలో తుఫాను వర్షపాతం పెరిగే అవకాశం ఉన్నందున రాత్రి సమయంలో ప్రజలు బయటకు రావద్దని సూచించారు. వీరితోపాటు జీలుగుమిల్లి ఎస్ఐ వి క్రాంత్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

## పునరావాస శిబిరాన్ని సందర్శించిన అధికారులు



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మోంథా తుఫాన్ నేపథ్యంలో మండల కేంద్రమైన కామవరపు కోట జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి కె వి.సుబ్బారావు, ఎంపిడివో ఎం. సరళ కుమారి, తహసిల్దార్ ఎలీషాతో పాటు సందర్శించారు. పునరావాస శిబిరంలో సదుపాయాలతో పాటు వైద్య శిబిరం వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో ఎవ్వరికి ఏ ఇబ్బంది రాకుండా చూడాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి, విలేజ్ రెవెన్యూ అధికారు లను ఆదేశించారు.

## మొంథా తుఫాన్ బీభత్సం

### స్తంభించిన జనజీవనం




**యలమంచిలి, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవారం మొ%శీ%థా తుఫాన్ కారణంగా ఎక్కడికక్కడే జన జీవనం స్తంభించింది. మండల వ్యాప్తంగా చిరు వ్యాపారాలన్నీ మూతపడ్డాయి. ఈదురు గాలులు, భారీ వర్షాలతో వాతావరణం అల్లకల్లోలంగా మారింది. దీంతో భారీ ఎత్తు కలిగిన కొబ్బరి చెట్లు దెబ్బ తిన్నాయి.

గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాల్లో చెట్లు నేలకొరిగాయి. ఈదురు గాలులకు రహదారులపై చెట్లు అడ్డంగా పడడంతో ఆయా గ్రామాల్లోని ప్రయాణికులకు కొంత మేరకు అంతరాయం కలిగింది. గ్రామపంచాయతీ వారు వాటిని తొలగించి రూట్ క్లియర్ చేయించారు. చించినాడలో జిల్లెల్ల బోసు అనే వ్యక్తి ఇంటిపై ఓ భారీ వృక్షం పడింది. దీంతో కుటుంబ సభ్యులకు పెను ప్రమాదం తప్పింది. బుధవారం సాయంత్రం నాటికల్లా ఈ తుఫాన్ తీరం దాటనుందని ప్రసార మాధ్యమాల ద్వారా వార్తలు రావడం తో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# రైతన్నలు నష్టపోకుండా చర్యలు తీసుకుంటాం....

**రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్‌తో రైతన్నలు నష్టపోకుండా వారి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇప్పటికే ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర విప్, బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంనందు ప్రజలకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాను కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని, విపత్తులను ఎదుర్కొనేందుకు అధికారులు సమర్థంగా ఉన్నారని ఆయన అన్నారు.



నియోజకవర్గంలోని అధికారులు అందరూ ఆయా శాఖల తరపున అప్రమత్తమై గ్రామస్థాయి లోనూ, వార్డు స్థాయిలోనూ విధులలో నిమగ్నమై యున్నారనీ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతాంగం సుమారు 138 టన్నులు అంటే 14 నుండి 15 లారీల ధాన్యం మిల్లులకు తరలించి వారికి నష్టం లేకుండా చేయుట జరిగిందని తెలిపారు. నిండు చూలాలైన 13మంది గర్భిణీ స్త్రీలను సురక్షితంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచామని తెలిపారు. తుఫానుకు సంబంధించి ఏ విధమైనటు వంటి అత్యవసరమైన పరిస్థితి ఉన్న వెంటనే క్యాంపు కార్యాలయంలో తెలియజేయవల సిందిగా సూచించారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించిన తుఫాను ప్రత్యేక అధికారి, డిఐజి సెంథిల్ కుమార్



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా తుఫాను ప్రత్యేక అధికారిగా ఆక్టోపస్ డిఐజి సెంథిల్ కుమార్ నియమితులయ్యారు. మంగళవారం ఆయన ఏలూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో అత్యాధునిక పరిజ్ఞానంతో పనిచేసే కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తుఫాను ప్రత్యేక అధికారి డిఐజి సెంథిల్ కుమార్ కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ప్రస్తుతం చేపడుతున్న చర్యలను ఆయనకు వివరించారు. ఎన్ డి ఆర్ ఎఫ్,ఎస్ డిఆర్ఎఫ్, ఈడిఆర్ఎఫ్ బృందాలు డ్రోన్ ల సహాయంతో సమస్య ఆత్మక ప్రాంతాలను తుఫాను ప్రభావిత ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయ ని, ఈ పర్యవేక్షణను ఈ కమాండ్ కంట్రోల్ నుండి మనం కూడా పర్యవేక్షిం చొచ్చుని ఆ విధంగా చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ డీఐజీ సెంథిల్ కుమార్ కు వివరించారు. అంతేకాకుండా ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టమని ఆయనకు తెలిపారు. ఇప్పటికే తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పునరావసర యంత్రాలకు తరలించమని ఆయన తెలిపారు.అనంతరం డిఐజి సెంథిల్ స్వయంగా కామెంట్ కంట్రోల్ రూమ్ లో పనితీరును అక్కడ పరిస్థితిని సమీక్ష విధానాన్ని చూశారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ను డిఐజి అభినందించారు.

# పునరావస కేంద్రాల్లోని ప్రజలు అధైర్యపడవద్దు

**శాసనసభ్యులు బడేటి చంటి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్**





**ఏలూరు,మేజర్ న్యూస్:** ముంచు కొస్తున్న తుఫాను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందస్తుగా ఇచ్చిన సమాచారం మేరకు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాల మేరకు రెండు రోజులుగా నగరపాలక సంస్థ పరిధిలో డ్రైనేజీలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం,పూడికలు తీయడం,హోర్డింగులు,దుకాణాల వద్ద రోడ్లమీద వేసిన రేకుల షెడ్లను తొలగించే పనులు,అవసరం అయిన చోట ఇసుక బస్తాలు చేరవేయడం,పూరి గుడిసెలు, రేకులషెడ్ల లో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి పనులు రేయింబవళ్లు వేగంగా జరుగుతున్నాయన్నారు.

శాసనసభ్యులు బడేటి,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్ఆర్ మంగళవారం సాయంత్రం కమిషనర్ ఏ.భాను ప్రతాప్, అదనపు కమిషనర్ డి. శ్రీనివాస రావు,డిప్యూటీ కమిషనర్,ఎం ఇ లతో కలిసి తంగెళ్ళమూడి వంతెన వద్ద ఉన్న మెహర్ మసీదులో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి వెళ్లారు. అక్కడ ఉన్న 50 కుటుంబాల వారిని కలిసి వారికి అందుతున్న సహాయక చర్యలు,మెడికల్ సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు.

తుఫాను కారణంగా ముందస్తుగా అందరిని పునరావాస కేంద్రాలకు తరలించామని తమకు ఏ అవసరమైన మేము అండగా ఉంటామని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు హామీ ఇచ్చారు. మెహర్ మసీదు పునరావస కేంద్రానికి ఇచ్చినందుకు కమిటీ పెద్దలను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం లంకపేట 6వ రోడ్ లో నివాసముంటున్న వారి ఇళ్లవద్దకు వెళ్లి పునరావాస కేంద్రాలకు వెళ్లి సురక్షితంగా ఉండాలని తెలిపారు. తమ్మిలేరు వరద వచ్చే ప్రమాదం ప్రస్తుతానికి లేదని ఒకవేళ వచ్చినట్లయితే ముందస్తుగా చర్యలు తీసుకోవడానికి అన్ని సిద్ధం చేయాలని కమిషనర్,మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే చంటి ఆదేశించారు. ఈ పర్యటనలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ ఉన్నారు.

# పెదవేగి మండలంలో రెండు పునరావాస కేంద్రాలు



పెదవేగి,మేజర్ న్యూస్: మొందా తుఫాను ను దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా పెదవేగి మండలంలో రెండు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి రామ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయరాయి, బాపిరాజు గూడెం గ్రామాలలో రెండు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ముఖ్యంగా పారిశుద్ధ్యం, అవసరమైన మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేసి మండల స్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన తెలిపారు.

సోమవారం మధ్యాహ్నం నుండి ఏర్పాటు చేసిన ఈ పునరావాస కేంద్రాలను తుఫాను ముగిసేంతవరకు కొనసాగించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్ డి భ్రమ రాంబ, ఎంపీడీవో రవికుమార్ పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి





## ఎమ్మెల్యే 'మద్దిపాటి '

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం వద్ద,మండల స్థాయి అధికారులతో తుఫాను ప్రభావం పై ముందస్తు, తదనంతర చర్యలపై, స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల మైన మన అందరిపై బాధ్యత ఉందని ఆయన అన్నారు. ఎక్కడ అలసత్వం వహించొద్దని పునర వాస కేంద్రాలులో ఉన్న ప్రజలకు అవసరమైన ఆహారాన్ని దేవస్థానం వారు ఏర్పాటు చేస్తున్నారని, ఆహారాన్ని పునరావా సకేంద్రంలో అందరికీ అందజేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న ప్రజలకు త్రాగునీరు,కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజలకు ధైర్యం తెలియజేయాలని అనుకోని ఉత్పత్తిని ఎదుర్కోవ డానికి యంత్రాంగం అంతా సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముక్కంటి,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు మండల స్థాయి అన్ని విభాగాల అధికారులు. స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెనుగొండ శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాడేపల్లి గూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, వాసవి పాయింట్స్ అధినేత పెనుగొండ శ్రీనివాసరావు ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి, గొంట్ల మోహనరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రంలో తొలిసారిగా వ్యాపార సంస్థలు ప్రారంభించినప్పుడు తొలిసారి కొనుగోలుకు శ్రీనివాసరావును ఆహ్వానిస్తూ ఉండడంతో ఈయనకు బోనీ శ్రీను అనే పేరు కూడా మంచిగా ప్రచారంలో ఉంది. పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ, కులపరమైన మతపరమైన కార్యక్రమాలలో తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అందరికీ అందుబాటులో ఉండే కష్టజీవి గా మంచి పేరుంది. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నికైన బోని శ్రీనును శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లేపర్ రాము, కార్యదర్శి సుందరం, కోశాధికారి భోగవల్లి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వబిలిశెట్టి నటరాజ్ పలువురు ప్రముఖులు అభినందించారు.

# కేపీ పాలెం తుఫాన్ పునరావాస కేంద్రంను పరిశీలించిన జెసిరాహుల్ కుమార్ రెడ్డి



**మొగల్తూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కేపీ పాలెం తుఫాన్ పునరావాస కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారంపరిశీలించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో బాధితులకు అందుతున్న త్రాగునీరు, ఆహారం, వసతి విద్యుత్ సరఫరా వైద్య సహాయం,చిన్నారులకు పాలు, పారిశుధ్య నిర్వహణ గురించి బాధితుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో పునరావాస కేంద్రా ల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులకు ఎటువంటి అసౌకర్య ములు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

# కూలీలకు పని కల్పించాలని డిమాండ్




**కుక్కునూర.మేజర్‌న్యూస్:** మండలంలో వ్యవసాయ పనులు లేక కరువు పరిస్థితి ఏర్పడి ఇబ్బంది పడుతున్న కూలీలను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం కుక్కునూరు మండల కార్యదర్శి కూరాకుల. బాబూరావు ప్రభుత్వాన్ని కోరారు. గోదావరి వరదలు, తుఫాన్ల ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయి సాగు తగ్గి కూలీలకు పని లేకుండా పోయిందని అన్నారు.దీంతో పూట గడవని పరిస్థితి నెలకొని ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

పనులు కోల్పోయిన వ్యవసాయ కూలీలకు నిత్యావసర సరుకులతో పాటు ఒక్కొక కుటుంబానికి రూ 2 వేలు ఆర్థిక సహాయం చేసి అన్నీ విధాలుగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్నికోరారు.ఈకార్యక్రమంలో సోయం. దేవయ్య, కవులూరి. సోమయ్య,ఉంగ,రమేష్, నవీన్,మారయ్య ఉన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగా పునరావాస కేంద్రాలకు తరలించాలి





**రుచికరమైన భోజనం, అల్పాహారం అందించడంతోపాటు, స్వచ్ఛమైన తాగునీటినందించాలి**
**జనరేటర్ లను సిద్ధంగా ఉంచుకోవాలి**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**మొగల్తూరు/ నరసాపురం, మేజర్‌న్యూస్:**జిల్లాలో లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగా గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.మంగళవారం మొగల్తూరు మండలంలోని బెల్లంకొండ వారి మెరక రైతు భరోసా కేంద్రం, పాతపాడు జెడ్‌పిపి స్కూల్, భీమవరం మండలం నాగిడిపాలెం పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి కూడా పాల్గొన్నారు. పునరావస కేంద్రాలలోని ఏర్పాట్లను కలెక్టర్ అడుగడుగునా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. తుఫాను షెల్టర లో ఆశ్రయం పొందిన ప్రజలతో కొద్దిసేపు మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు.ఏర్పాట్లు బాగా చేశారని ఏ ఇబ్బందులు లేవని వారు బదులిచ్చారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన వారికి అందించే భోజనం, అల్పాహారం సుచిగా,రుచిగావేడివేడిగా అందించాలని, ఇందులో రాజీపడితే ఎట్టిపరిస్థితుల్లోఉపేక్షించేది లేదన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు సిబ్బందిని నియమించాలని, పునరావాస కేంద్రాల ప్రాంగణమంతా ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వృద్ధులను, పాత ఇళ్లు, పాడు పడిన ఇళ్లల్లో ఉన్నవారిని, పాకల్లో ఉన్న వారిని తప్పకుండా పునరావాస శిబిరాలకు చేర్చాలని తెలిపారు. అదే విధంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని,వారిబంధువుల ఇళ్లకు వెళతామని చెప్పేవారిని వారి బంధువుల ఇళ్ల వద్దకే సురక్షితంగా చేర్చాలని ఆదేశించారు. గర్భిణీలను గుర్తించి వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని,నెలలు నిండిన వారిని సమీప పి హెచ్ సి లేదా సి హెచ్ సి ల్లో చేర్పించాలని, వారికి అవసరమైన మందులు, ఆహారాన్ని అందించాలని తెలిపారు. తప్పుడు వార్తలను, వదంతులను వ్యాపించకుండా, ప్రజల్లో లేని పోని అనుమానాలు రేకెత్తకుండా రెవిన్యూ అధికారులు చూడాలని తెలిపారు. చెరువుల్లో చేరే ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో పై దృష్టి సారించాలని, గండ్లు పడితే ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇసుక బస్తాలు, వాహనాలు, సిబ్బంది బలహీనంగా ఉన్న చెరువుల వద్ద అవసరమగు సామగ్రి తో పొజిషన్ లో ఉండాలని, ఇరిగేషన్ అధికారులతో పాటు రెవిన్యూ అధికారులు కూడా ఉండాలని తెలిపారు. విద్యుత్ అధికారులు తన సామగ్రి తో సిద్ధంగా ఉండాలని, ఆర్అండ్‌బి అధికారులు ఎక్కడెక్కడ ముప్పు ఉందో గుర్తించి ఆ ప్రాంతాల్లో వారి సామాగ్రితో, సిబ్బంది తో సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదం సంభవిస్తే తప్పించుకునే అవకాశం ఉండేలా పశువులను కట్టకుండా ఉంచాలని తెలిపారు. తాగు నీరు కలుషితం కాకుండా క్లోరిన్ కలిపిన నీటిని సరఫరా చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఈకి డి.పి.ఓలకు సూచించారు. అత్యవసర మందులు, అత్యవసర వాహనాలతో సిద్ధంగా ఉండాలని డిఎంహెచ్ఓకు ఆదేశించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని, అధికారులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, మొగల్తూర్ తహసిల్దార్ రాజ్ కిషోర్, యలమంచిలి తహసిల్దార్ జి.పవన్, విద్యుత్ శాఖ ఈఈ మధుబాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

# పునరావాస శిబిరం సందర్శించిన ఆర్డీవో



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** మోంథా తుఫాన్ నేపథ్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంగళవారం జంగారెడ్డిగూడె ఆర్డీవో ఎంవీ. రమణ సందర్శించారు. అక్కడ శిబిరంలో ఉన్నవారికి కావాల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. వీరితో పాటు తహసీల్దార్ ఎలీషా, సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు మహమ్మద్ , రమేష్ పాల్గొన్నారు.

# ప్రజలంటే ప్రాణం - నష్ట నివారణ చర్యలు అద్భుతం

**మోంథాతుఫాన్‌పై అప్రమత్తత**
**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**
**ప్రజలంటే ప్రాణం అంటున్న**
**ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :**ప్రజలంటే ప్రాణం – నష్ట నివారణ కోసం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేపడుతున్న చర్యలు అద్భుతం అంటున్న నియోజకవర్గ ప్రజలు. బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథాతుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఎటువంటినష్టం జరగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, ఆర్డిఓ, ఏడు మండలాల ఎంపీడీవో లతో ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని తెలుసుకుంటూ సూచనలు సలహాలు ఇచ్చారు.తుఫాన్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, రక్షణ ఏర్పాట్లు, శిథిల మైన ఇళ్లల్లో ఉన్న వారిని సంచార జాతుల వారికి పునరావాస చర్యలు వంటి అంశాలపై ఎమ్మెల్యే బాలరాజు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ యంత్రాంగం ఇచ్చే సూచనలను పాటించాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. అవసరమైతే తక్షణ సహాయ చర్యలు చేపట్టేందుకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుఫాన్‌కు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 9110362916 కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న వాగులు, కల్వర్టుల ద్వారా వచ్చే వరద ప్రభావాన్ని అధికారులు పరిశీలిస్తూ సమాచారాన్ని సేకరిస్తున్నారు. వాతావరణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సూచనలను పాటిస్తూ ఎమ్మెల్యే బాలరాజు ప్రజల కోసం పడుతున్న తాపత్రయాన్ని చూసి ప్రజలంటే ప్రాణం నష్ట నివారణ చర్యలు అద్భుతం అని కొనియాడుతున్నారు.

## రైతు బజార్లో ధరలపై మంత్రి పార్థసారథికి ఫిర్యాదు



**నూజివీడు, మేజర్ న్యూస్:** మంత్రి పార్థసారధికి నూజివీడు రైతు బజార్లో బోర్డు పై ఉన్న ధరలకన్న అత్యధిక ధరలకు కూరగాయలు అమ్ముతున్నారని స్థానికులు మంగళవారం పిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన మంత్రి పార్థసారధి రైతుబజార్ అధికారులతో మాట్లాడి ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. నూజివీడు రైతుబజార్లో ప్రైవేట్ రైతు బజారు కన్నా అధికధరలకు అమ్ముతున్నారని గత కొంతకాలంగా పిర్యాదులు వస్తున్నాయి. దుకాణదారులు కొంతమంది అధిక ధరలకు అమ్ముతున్నారని తమకు పిర్యాదులు వచ్చాయని ఎన్నిసార్లు దుకాణదారులకు చెప్పిన వారి ప్రవర్తన మార్చుకోవడం లేదని మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ భవాని తెలిపారు. మంత్రి పార్థసారధి ఈ విషయంపై తమ సిబ్బందిని ప్రశ్నించినట్లు వారు తెలిపారు.. అధిక ధరలు అమ్మే దుకాణదారులపై దృష్టి సారించి వారి లైసెన్స్ రద్దు చేస్తామని సూపర్వైజర్ భవాని స్పష్టం చేశారు.

## అనారోగ్య బాధితుడికి స్పందన ఆర్థిక సహాయం



**కొయ్యలగూడెం ,రూరల్ మేజర్‌న్యూస్** :అస్వస్థతకు గురై పరింపూడి గ్రామానికి చెందిన ముప్పిడి విజయ్ కు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని స్పందన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బలుసు నాగేశ్వరరావు అన్నారు. స్పందన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 5000 రూపాయల నగదును విజయ్ తండ్రి సాల్మన్ కు వారి గృహమునందు అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ వర్కర్ ముప్పిడి చిన్నబాబు తెలిపిన కథనం ప్రకారం ఇటీవల తలకు గాయమై మెదడులో రక్తం గడ్డ కట్టి మంచాన పడిన విజయ్ చికిత్సకు మరియు ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సహాయం అందించడం జరిగిందని అన్నారు . మనం అందించే చేయూత వారి ఇంట చిరు దీపాన్ని వెలిగిస్తుందని ఆయన తెలిపారు. మానవతావాదులు స్వచ్ఛంద సేవా సంస్థలు బాధితుడికి సహాయం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. ప్రవీణ్ కుమార్, షేక్ . జహంగీర్ భాషా, విశం. జీవన్ కుమార్ , రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** తుఫాను ప్రభావం వల్ల నియోజకవర్గంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వారితో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసిందని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. రెవిన్యూ, పోలీస్, వైద్య శాఖ తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. పీఎం లంక, సర్దుకొడప, పాట పాడు, వేములదీవి తదితర ప్రాంతాల్లో జానకిరామ్ పర్యటించారు.